## //పత్రికా ప్రకటన//

రాజన్న సిరిసిల్ల జిల్లా కె.జి.బి.వీ లలోని ఖాళీగా ఉన్న అకౌంటెంట్ మరియు ఏఎన్ఎం పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిన పనిచేయుటకు అర్హత ఆసక్తి కలిగిన మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి ఎస్ వినోద్ గారు ఒక ప్రకటన తెలియజేశారు. అభ్యర్థులు స్థానికులై ఉండవలెను ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్ ఆధారంగా స్థానికత నిర్ధారించబడును 18 నుండి 45 ఏళ్ల మధ్య వయసు కలిగిన మహిళ అభ్యర్థులు మాత్రమే అర్హులు. జిల్లాలో 3 అకౌంటెంట్ (Category - EWS,BC-B,OC) , 2 ఎ.ఎన్.ఎం (Category - BC-B,OC) పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

అకౌంటెంట్ పోస్టులకు కామర్స్ డిగ్రీతో పాటు certificate course in Basic computer skills (MS Word, Excel etc) లేదా B.Com Computers అర్హత కలిగి ఉండాలి. పోస్టు గ్రాడ్యుయేట్ క్వాలిఫికేషన్ అర్హత ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వబడును. ఎ.ఎన్.ఎం పోస్టుకు ఇంటర్మీడియట్ తో పాటు ఎ.ఎన్.ఎం ట్రైనింగ్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి. అదేవిధంగా GNM కోర్సు లేదా B.Sc. Nursing అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడును. ఎంపిక పూర్తిగా మెరిట్ ఆధారంగా జరుగును.

పూర్తి సమాచారం అధికారిక వెబ్‌సైట్ https://rajannasiricilla.telangana.gov.in లో అందుబాటులో ఉంటాయి. అర్హత మరియు ఆసక్తిగల మహిళా అభ్యర్థులు జిల్లా విద్యాధికారి కార్యాలయం ఎస్- 34 జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం సముదాయము, రాజన్న సిరిసిల్ల యందు కింద తెలిపిన తేదీలలో అప్లికేషన్లు సమర్పించగలరు.

| క్రమ సంఖ్య | కార్యాచరణ | తేదీ / కాలపరిమితి |
|---|---|---|
| 1 | నోటిఫికేషన్ విడుదల | 23.10.2025 |
| 2 | దరఖాస్తుల స్వీకరణ | 24.10.2025 నుండి 27.10.2025 వరకు |
| 3 | తాత్కాలిక మెరిట్ లిస్ట్ వెబ్‌సైట్‌లో ప్రదర్శన | 30.10.2025 |
| 4 | అభ్యంతరాలు స్వీకరణ | 31.10.2025 |
| 5 | తుది మెరిట్ లిస్ట్ మరియు షార్ట్‌లిస్ట్ ప్రదర్శన | 03.11.2025 |
| 6 | సర్టిఫికెట్ వెరిఫికేషన్ | 04.11.2025 |

22/X/25

జిల్లా విద్యా అధికారి &
సంయుక్త ప్రాజెక్టు అధికారి,
సమగ్ర శిక్ష, రాజన్న సిరిసిల్ల జిల్లా.